వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాల ఆవిష్కరణ
- కలెక్టరేట్‌లో కలెక్టర్ హనుమంతు కె. జెండగే పతాకావిష్కరణ
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

భువనగిరి కలెక్టరేట్ : కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి అర్బన్ : మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి కలెక్టరేట్, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాలు, గ్రామాల్లో వేడుకలను ఉత్సాహంగా జరుపుకొన్నారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ హనుమంతు కె. జెండగే జాతీయజెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. పాఠశాలల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ గంగాధర్, కలెక్టర్ కార్యాలయ పరిపాలనా అధికారి జగన్‌మోహన్‌ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

- భూదాన్‌పోచంపల్లి : తాసీల్దార్ కార్యాలయం వద్ద తాసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, రామానంద సంస్థ వద్ద ఇన్‌చార్జి డైరెక్టర్ సాయిలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేకాధికారి మహ్మద్ కామిల్, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, శ్రీనివాస్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద పార్టీ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, పీహెచ్‌సీ వద్ద మండల వైద్యాధికారి శ్రీవాణి, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ భూపాల్‌రెడ్డి, టై అండ్ డై అసోసియేషన్ వద్ద అధ్యక్షుడు భారత లవకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- వలిగొండ : మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేకాధికారి జగన్నాథం, తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్‌రెడ్డి తమ కార్యాలయాల వద్ద జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.
- వలిగొండ : జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు
- బీబీనగర్ : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీధర్, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి తమ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- యాదగిరిగుట్ట : పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, యాదగిరిగుట్ట కొండపైన వీవీఐపీ కార్యాలయం వద్ద ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- తుర్కపల్లి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి సురేశ్, తాసీల్దార్ దేశ్యా, ఎస్ఐ షఫియొద్దీన్, పీఏసీఎస్ చైర్మన్ నరసింహారెడ్డి తమ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తుర్కపల్లి, మూడాపురం, ముల్కలపల్లి గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన క్రీడ పోటీలో విజేతలకు గట్టు నిఖిల్ ఫౌండేషన్ వారు బహుమతులు అందించారు.
- చౌటుప్పల్ : ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయం వద్ద చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, తాసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కటి నిరంజన్‌గౌడ్ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- అడ్డగూడూరు : మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రత్యేకాధికారి కృష్ణ, తాసీల్దార్ శేషగిరిరావు, ఎస్ఐ నాగరాజు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, ఏఓ అరుణకుమారి తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- మోత్కూరు : తాసీల్దార్ ఉపేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి, మండల పరిషత్ ప్రత్యేకాధికారి యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, ఇన్‌చార్జి గ్రంథాలయ అధికారి చిలకమర్రి బాబుచారి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొన్నెబోయిన రమేశ్ తమ కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మండల పరిషత్‌లో జెండావిష్కరణ అరగంట ఆలస్యం

చౌటుప్పల్, ఆగస్టు 15 : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ నిర్ణయించిన సమయం కన్నా అరగంట ఆలస్యమైంది. స్థానిక ఎంపీడీఓ సెలవులపై వెళ్లగా సంస్థాన్‌నారాయణపురం ఎంపీడీఓకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. గురువారం మండల ప్రత్యేకాధికారి రవీందర్ జెండా ఆవిష్కరించాల్సి ఉండగా ఆయ సమయానికి చేరుకోలేక పోవడంతో అరగంట ఆలస్యంగా కార్యాలయ సూపరింటెండెట్ విజయ్‌కుమార్ జెండాను ఎగురవేశారు. ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు.

యాదగిరిగుట్ట తాసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న తాసీల్దార్ వెంకటేశ్వర్లు

యాదగిరికొండపైన వీవీఐపీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆలయ ఈఓ భాస్కర్‌రావు

ఆలేరు రూరల్ : కొలనుపాకలో జెండావిష్కరిస్తున్న మదర్ డెయిరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి

యాదగిరిగుట్టలో జాతీయ పతాకావిష్కరణలో పాల్గొన్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం) : తాసీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

తుర్కపల్లి : జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న తాసీల్దార్ దేశ్యా, సిబ్బంది

మోటకొండూర్ : స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్న తాసీల్దార్ శాంతిలాల్, సిబ్బంది

బొమ్మలరామారం : జాతీయ జెండాను ఎగురవేస్తున్న తాసీల్దార్ శ్రీనివాస్‌రావు

వలిగొండ : జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేస్తున్న తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు

బీబీనగర్ : మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : తాసీల్దార్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న తాసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి

చౌటుప్పల్ : జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, అధికారులు

చౌటుప్పల్ : మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ చౌటుప్పల్ మండలాధ్యక్షుడు నిరంజన్‌గౌడ్

రామన్నపేట : జాతీయ జెండాను ఎగుర వేస్తున్న తాసీల్దార్ లాల్‌బహదూర్

అడ్డగూడూరు : బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి

అడ్డగూడూరు : జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న తాసీల్దార్ శేషగిరిరావు


మోత్కూరు : బీఆర్ఎస్ కార్యాలయం వద్ద జెండాకు వందనం చేస్తున్న పార్టీ మండలాధ్యక్షుడు రమేశ్

మోత్కూరు : మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ గుర్రం కవిత

రాజాపేట : జాతీయ జెండాకు వందనం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేశ్

భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో పోలీస్ పరేడ్‌లో పాల్గొన్న పోలీసులు

భువనగిరిలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ప్రదర్శించిన విద్యాశాఖ శకటం

భువనగిరిలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో విద్యార్థినుల నృత్య ప్రదర్శన

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లక్ష్మీనరసింహుడికి ఘనంగా నిత్యోత్సవాలు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు ఆశీర్వచనం చేస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఆగస్టు 15: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామికి గురువారం నిత్యోత్సవాలు ఘనంగా జరిగాయి. తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. స్వయంభూ ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖమండపంలో శ్రీవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా సువర్ణపుష్పార్చన జరిపించారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి సేవ, దర్బార్ సేవ చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 18 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకొని స్వామివారి ఖజానాకు రూ. 28,10,361 ఆదాయం సమకూరిందని అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని రాష్ట్ర పర్యాటకశాఖ ఎండీ డాక్టర్. కె. లక్ష్మి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. గురువారం వేరువేరుగా కొండపైకి చేరుకున్న వారు స్వయంభూ పంచనారసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ అర్చకులు వారికి సంప్రదాయ స్వాగతం పలికారు. అర్చకులు వేదాశీర్వచనం చేయగా అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందించారు.

మల్లేశ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

మల్లేశ్ కుటుంబానికి మాజీ ప్రభుత్వ విప్ పరామర్శ

యాదగిరిగుట్ట, ఆగస్టు15: మండలంలోని మైలారీగూడేనికి చెందిన కాదూరి మల్లేశ్ ఇటీవల మృతి చెందా డు. ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి గురువారం గ్రామానికి వెళ్లి మల్లేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మాజీ ఉప సర్పంచ్ మారెడ్డి కొండల్‌రెడ్డి ఉన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

- బీఆర్ఎస్ నాయకుడు మహేందర్‌రెడ్డి

విద్యార్థికి నగదు అందిస్తున్న మహేందర్‌రెడ్డి

రామన్నపేట,ఆగస్ట్15: విద్యార్థులు క్రమశిక్షణతో ఉండి బాగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి కోరారు. మండలంలోని వెల్లకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతి వారీగా ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.2వేలు, ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థికి వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతులు అందించారు. పాఠశాలకు అవసరమైన రెండు కంప్యూటర్లను అందిస్తానని, ఈ సంవత్సరం పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ. 10వేల చొప్పున ఇవ్వనున్నట్లు ప్రకటించారు. హెచ్ఎం సురేందర్‌రెడ్డి, నాయకులు వరికుప్పల భాస్కర్, సతీశ్‌రెడ్డి, నకిరేకంటి అశోక్, శ్రీధర్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చేనేత అవార్డు గ్రహీతకు సన్మానం

కర్నాటి వెంకటేశంను సన్మానిస్తున్న చేనేతశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామఅయ్యర్

చౌటుప్పల్ రూరల్, ఆగస్టు15 : జాతీయ అవార్డు గ్రహీత చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి చెందిన కర్నాటి వెంకటేశంను గురువారం హైదరాబాద్‌లోని చేనేత సేవా కేంద్రంలో చేనేత శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజారామఅయ్యర్ ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందించారు. చేనేత వృత్తిలో ప్రత్యేకతను ప్రదర్శించిన కార్మికులను ఆమె అభినందించారు.

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న మాజీ ఎంపీటీసీ మర్రి వసంత

విద్యార్థులకు బహుమతుల అందజేత

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు15 : మండలంలోని పుట్టపాక ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి గురువారం రూ.10 వేల విలువైన బహుమతులను మర్రి నర్సిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎంపీటీసీ మర్రి వసంత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులకు బహుతులు అందిస్తున్నట్లు, ఎంపీటీసీగా తనకు వచ్చిన గౌరవ వేతనాన్ని పాఠశాలలో విద్యా వలంటీర్‌కు చెల్లించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామల భాస్కర్, ప్రధానోపాధ్యాయుడు హన్మంతు, ట్రస్ట్ కోశాధికారి మర్రి మనోహర్‌రెడ్డి, గ్రామ పెద్దలు వర్కల చంద్రశేఖర్, వీరబాబు, పెద్దులు, గజం అంజయ్య, మల్లారెడ్డి, నర్సింహ, నాగరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ వితరణ

పీఏసీఎస్ చైర్మన్ యాదిరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు15: మండలంలోని గుజ్జ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు పీఏసీఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి గురువారం తన సంవత్సర గౌరవ వేతనం రూ.60 వేలతో కంప్యూటర్, సౌండ్ బాక్స్‌ను అందించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న యాదిరెడ్డిని ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీపతి రాందెడ్డి, చాడ నర్సింహ, మైల యాదవరెడ్డి, జైపాల్ రెడ్డి, ఎర్ర శ్రీశైలం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమంగా విక్రయిస్తున్న మద్యం పట్టివేత

వలిగొండ, ఆగస్టు15: మండలంలోని చిత్తాపురం గ్రామంలో కిరాణ షాపులో అక్రమంగా మద్యం నిల్వ చేసి అమ్ముతున్నారనే సమాచారంతో గురువారం ఎస్ఓటీ పోలీసులు దాడి చేశారు. రూ.13 వేల విలువైన మద్యాన్ని సీజ్ చేశారు. వివిధ బ్రాండ్‌లకు చెందిన 18 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు. కిరాణషాపు యజమాని బీమాగాని రంగయ్యపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్‌లాల్ తెలిపారు.

కస్తూర్బా గాంధీ విద్యార్థులకు టిఫిన్ బాక్స్‌లు అందజేత

అడ్డగూడూరు, ఆగస్టు15: మండలంలోని కంచనపల్లిలోగల కస్తూర్బా గాంధీ విద్యాలయం బాలికలకు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కోక భిక్షం గురువారం టిఫిన్ బాక్స్‌లను అందించారు. పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొని 60 మంది విద్యార్థినులకు టిఫిన్ బాక్స్‌లు, గ్లాసులను అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె. సరిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి సంజీవరెడ్డి రాజీనామా

మోటకొండూర్, ఆగస్టు 15: కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు ఎల్లంల సంజీవరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ అధ్యక్షుడిగా ఐదు సంవత్సరాలుగా అందరి సహకారంతో మండలంలో పార్టీని బలోపేతం చేశానని పేర్కొన్నారు. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజీనామా చేయడంతో పార్టీలో గందరగోళ పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు చర్చించుకుంటున్నారు.